www.aksharamtelugudaily.com
సుఫల
అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
మంగళవారం 14, మే 2024 పేజీలు : 4

# శాసనసభ ఎన్నికల్లో ఓట్లు.. పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు గల్లంతు!

**కిందిస్థాయి సిబ్బంది,మండల అధికారుల నిర్లక్ష్యం**

**పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ఓటర్లు ఓటు గల్లంతవ్వడంతో వాగ్వాదానికి దిగిన ప్రజలు**

**శంకరపట్నం/కరీంనగర్/మే 13 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం కేశవపట్నం, అంబాలాపూర్ గ్రామాలలో కిందిస్థాయి సిబ్బంది,మండల అధికారుల నిర్లక్ష్యంతో ఓటర్లు వారి స్వచ్ఛమైన ఓటు హక్కును కోల్పోయారు.కేశవపట్నం, అంబాలాపూర్ గ్రామాలలో శాసనసభ ఎన్నికల్లో ఓటు వినియోగించుకున్నామని, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్ జాబితాలో పేరు లేకపోవడంతో పోలింగ్ సెంటర్ నుండి వెనుతిరిగారు.ఎలక్షన్ కమిషన్ కోట్ల రూపాయలు వెచ్చించి ప్రతి ఒక్కరూ బాధ్యతరహితంగా ఓటు వేయాలని అవగాహన కల్పించిన శంకరపట్నం మండలంలో కిందిస్థాయి,మండల స్థాయి అధికారుల నిర్లక్ష్యం పై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.





2లో..

# ఓటమి భయంతో ప్రలోభాలకు తెర

**ఓటర్లను ప్రలోభావాలు గురిచేసిన పార్టీలు**

ముస్తాబాద్ మండలంలోని ప్రధాన పార్టీ నాయకులు ఓటర్ మహాశయులను ఆకర్షించుకునేందుకు మద్యం డబ్బులతో ఓటర్లను అకట్టుకున్నారు.రాత్రి వరకు నిశ్శబ్దంగా ఉన్న అన్ని గ్రామాల్లో అర్ధరాత్రి వరకు నోటు కు ఓటు ఆయుధం ఉపయోగించారు. ఓటర్లను విభజించుకొని గడప గడప ఎన్ని ఓట్లు ఉంటే అన్ని పంపిణి చేశారు కొన్ని గ్రామాల్లో ఎవరైతే మనీ తీసుకోని ఓటు వేస్తారో వారికీ అందచేశారు మరికొన్ని గ్రామల్లో కుల సంఘాల కు ముట్టచెప్పారు ఆసంబ్లీ ఎన్నికల్లో లేని పంపకం . పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి ఆయా పార్టీ అభ్యర్థులు ప్రత్యేక వ్యూహాలు రచించారు .

• రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /(అక్షరం న్యూస్ )

# క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్..



2లో..

**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్):** లోకసభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను పోలీసు కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. ఖమ్మం రూరల్ డివిజన్ పరిధిలోని యం.వి.పాలెం, తెల్దారుపల్లి, పిండిప్రోలు, కాచిరాజుగూడెం, ఖమ్మం నగరంలోని రమణగుట్ట , ఎస్ ఆర్ %డ% బిజిఎన్ ఆర్ కాలేజ్, వైరా ,ఏన్కూరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఓటర్లకు కల్పించిన సౌకర్యాలపై పోలింగ్ అధికారులతో మాట్లాడారు. ఏవరికి ఇబ్బందులు లేకుండా వరుస క్రమంలో వెళ్లి ఓటును వినియోగించుకోవాలని ఓటర్లకు సూచించారు. క్రమపద్ధతిలో పోలింగ్ బూత్ లోనికి ఓటర్లను అనుమతించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. అలాగే ఓటు వేసిన వారిని పోలింగ్ కేంద్రాలలో వేచి ఉండకుండా బయటకు పంపించాలన్నారు.



## రఘునాథపల్లిలో నేషనల్ హైవేపై

# ఘోర రోడ్డు ప్రమాదం

- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి దుర్మరణం
- ముగ్గురికి తీవ్ర గాయాలు

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ): ఓటు వేయకుంటే సచ్చిన వారితో సమానమని... భావించే పాత తరం నానుడిని నమ్మి.. తాము జీవనో పాధి కోసం నివాసముంటున్న ప్రదేశం నుండి సుమారు వంద కిలో మీటర్ల దూరంలో...తమ స్వగృహం వద్ద ఉన్న ఓటు హక్కును వినియోగించుకోవడానికి ద్విచక్ర వాహనంపై బయలు దేరిన భార్య భర్తలతో పాటు పదేళ్ల కుమారుడిని రోడ్డు ప్రమాద రూపంలో మృత్యువు కబళించిన సంఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలోని వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో వరంగల్ ఎస్ఆర్ఆర్ తోటకు చెందిన తిలకలపల్లి రవిందర్(35), తి లకలపల్లి జ్యోతి (32), తి లకలపల్లి భవిష్ (10) మృతి చెందారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి..వరంగల్ ఎస్ఆర్ఆర్ తోటకు చెందిన తిలకల పల్లి రవిందర్ కుటుంబ సభ్యులతో యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ లో గత అయిదు సంవత్సరాల నుండి చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. పెద్ద కుమారుడు పార్టును ఇంటి ఇంటి వద్దనే ఉంచి లోకసభ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడానికి మిగతా2 లో..

# ఓటమి భయంతో ప్రలోభాలకు తెర

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలోనే ముఖ్య పార్టీల అభ్యర్థులు పంపకాల పర్వానికి తెరతీశారు. ప్రలోభాలే ఓటు బలంగా భావిస్తూ.. ఓటుకు నోటు సూత్రాన్ని మరొక పార్టీ మందు పంపిణీ తో . ఓటు బలాన్ని.. నోటు బలహీనతతో సొమ్ము చేసుకున్నారు .. కొన్నిచోట్ల పార్టీల పంపకాలు పేచీలకు ఆజ్యం పోస్తున్నాయి. నువ్వా.. నేనా అంటూ సాగే ఎన్నికల పోరులో దండిగా డబ్బులు వస్తాయని ఆశించామని, పరిస్థితి వేరేలా ఉందని వాపోయారు ..పోలింగ్ బూత్లపై ఆధారపడి ఓటర్లకు డబ్బుపంపిణీ చేసేందుకు సిద్ధమైన నాయక గణంలో ఇప్పుడు కలవరపాటు



మొదలైంది. ఓటు బాసలు చేయించుకుంటూ.. నోటు ఊసులు చెప్పుకొంటున్నారు. కానీ, ఓటరు నాడి పట్టుకోవడంలో గిసలాటకొనసాగుతోంది.పంపకాల పేచీలు ఏమైనా కలవరపాటు గురిచేస్తాయా అంటూ ఆందోళనలో ఉన్నారు.ఒక్క ఓటుకు రూ.వెయ్యి, రూ.500 ఇచ్చినా.. చివరికి మాకేవేస్తారా? అనే సంశయం వ్యక్తమవుతోంది. పైకి గెలుపుపై ధీమానువ్యక్తం చేస్తున్నా లోలోపల దిగులు గుబులు పుట్టిస్తోంది. ఏది ఏమైనా తమ పూర్వ వైభావాన్ని తీసుకరావాలని ఒక పార్టీ. పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి స్థానిక ఎన్నికల పై పట్టుబిగించాలని పార్టీల నాయకులు కార్యకర్తలు అహర్నిశలు కృషి చేశారు ఏది ఏమైనా జూన్ 4 వ తేదీ నాడు ఎంపీ అభ్యర్థి భావితవ్యం తెలనున్నది.

# సీబీఎస్ఈ ఫలితాల్లో నవోదయ విద్యార్థుల ముందంజ

**చొప్పదండి/ కరీంనగర్,మే 13 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి లోని జవహర్ నవోదయ విద్యార్థులు 2023-2024 సంవత్సరానికి గాను పదవ, పన్నెండవ తరగతి విద్యార్థులు సీబీఎస్ఈ ఫలితాల్లో తమ సత్తా చాటి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి విజయ దుందుభి మోగించారని చొప్పదండి నవోదయ ప్రిన్సిపాల్ ఎం. మంగతయారు తెలిపారు. 10 వ తరగతిలో రిషిత మాధాసి 500 మార్కులకు 483 మార్కులు, వరక్ష మేరుగు 500 మార్కులకు 483 మార్కులు సాధించిన ఇద్దరూ 96.6 శాతం తో మొదటి ర్యాంక్ సాధించారు. దీరజ్ బాలు, రేవంత్ గౌడ్ లు ఇద్దరూ 500 మార్కులకు 482 మార్కులు సాధించి 96. 4 శాతం తో రెండవ ర్యాంక్



సాధించారు. థామస్ మచ్చ 500 మార్కులకు 478 మార్కులు సాధించి 95.6 శాతం తో మూడవ ర్యాంక్ సాధించాడు. తెలుగులో వందకు వంద మార్కులు ఆరుగురు విద్యార్థులు పొందారు. గణిత శాస్త్రంలో వందకు వంద మార్కులు ఏడుగురు విద్యార్థులు పొందారు. సాంఘిక శాస్త్రంలో ఇద్దరు విద్యార్థులు వందకు వంద మార్కులు పొందారు.

**12 వ తరగతి లో :**

సిద్దార్థ కర్రె 500 మార్కులకు 470 మార్కులు సాధించి 94 శాతం తో మొదటి స్థానం పొందాడు. గణేష్ 461 మార్కులు,92.2 శాతంతో రెండవ స్థానం పొందాడు. కేదారీశ్వర కృష్ణ 450 మార్కులు సాధించి 12 వ తరగతి లో 90 శాతంతో మూడవ స్థానం పొందాడు. అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ మంగతయారు అభినందించారు. అలాగే విద్యాలయ విద్యార్థుల ప్రతిభ కొరకు పాటుపడిన సిబ్బంది ని కూడా అభినందించారు. విద్యాలయ అభివృద్ధి కి సహకరించిన ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్ కి, మీడియా సిబ్బంది కి ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలియచేసారు.

# లిక్కర్ కరప్షన్ లేకుండా భారీగా ఓటు శాతం?

## - 71. 66% పోలింగ్ నమోదు

**ఓదెల/ పెద్దపల్లి మే 13(అక్షరం న్యూస్):** సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం మండలంలో నిర్వహించిన ఎన్నికల్లో ఎలాంటి లిక్కర్ కరప్షన్ లేకుండా ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించారు ఎలాంటి కరప్షన్ లిక్కర్ లేకుండా ఇంత ప్రశాంతంగా భారీ ఎత్తున పోలింగ్ నమోదు కావడంతో పలువురు అవాక్కవుతున్నారు అభ్యర్థులు ప్రచారానికే పరిమితం అయ్యారు తప్ప ఓటర్లను ప్రలోభావాలను చూపని అభ్యర్థులు ప్రశాంతంగా మండలంలో మొత్తం 71. 66% ఓట్ శాతం నమోదు కావడం చాలా విశేషం ఇక గ్రామాల వారీగా చూసుకుంటే

143వ పోలింగ్ కేంద్రం కొలనూరు లో 863 ఓట్లు ఉండగా 611 ఓట్లు పోలైనవి , 144వ బూతులు 1126 ఓట్లు ఉండగా 767 ఓట్లు పోలైనవి , 145వ బూతులో 848 కి 528 ఓట్లు పోలైనవి , 146వ బూతులు 1007 ఓట్లు ఉండగా 703 ఓట్లు పోలైనవి , 147వ హరిపురం బూతులు , 940 ఓట్లు ఉండగా 768 పోలైనవి , గోపరపల్లి 148 వ బూతులు , 1073 కి. 782 పోలైనవి , ఉప్పరపల్లి 149వ బూతులు 870కి 5 64 ఓట్లు ఫాలో అయినవి , కనగర్తి 150వ బూతులో 819కి 5 64 ఓట్లు పోలైనవి , 151 బూతులు 894 కి 6 39 ఓట్లు



పోలైనవి , 152 బూతులో 776కి 552 పోలైనవి , 153 వ బూతులో 1110 కి 760 ఓట్లు పోల్ అయినవి , పిట్టల ఎల్లయ్య పల్లి 154వ బూతులో 597 కి490 ఓట్లు పోల్ అయినవి , గుండ్లపల్లి 155 వ బూతులో 1036 కి 735 ఓట్లు పోల్ అయినవి , మడక 156వ బూతులో 728 కి 526 ఓట్లు పోలైనవి , 157 వ బూతులో 890 కి 665 ఓటు పోల్ అయినవి, ఓదెల 158 లో 778 కి 533 , 159 బూతులో 649 కి 433 పోలైనవి , 160 బూతులో 696. కి 478 పోలైనవి ,161 బూతులో 625 కి 460 పోలైనవి , 162 బూతులు 826 కి 550 పోలైనవి , 163 బూతులో 711 కి 511 పోలైనవి , 164 బూతులో 984 కి 688 పోలైనవి , 155 బూతులో 844 కి 627 పోలైనవి , కొమిర 166 బూతులో 995 కి723 పోలైనవి , 167 బూతులు 1081 కి759 పోలైనవి , నాంసానిపల్లి168 బూతులో 879 కి672 పోలైనవి , 169 బూతులో 724 కి 569 పోలైనవి , గూడెం 170 బూతులో 848 కి 313 పోలైనవి, పోత్కపల్లి171 బూతులో 1040 కి757 పోలైనవి ,, 172 బూతులు 711కి 496 పోలైనవి 173 బూతులో 662 కి 485 పోలైనవి , 174 బూతులో 763కి 483 పోలైనవి , జీలకుంట 175 బూతులో 1119 కి823 పోలైనవి , 176 బూతులో 919 కి665 పోలైనవి , చానకొండ , 177 బూతులో 1166 కి 796 పోలైనవి , 178 బూతులో 1036 కి 730 పోలైనవ , ఇందుర్తి 179 బూతులో 1009 కి 733 పోలైనవి , 180 బూతులో 737 కి 521 పోలైనవి , గుంపుల , 181 బూతులో 837 కి 571 పోలైనవి , 182 బూతులు 1058 కి780 పోలైనవి మొత్తం మండలంలోని 40 బూతుల్లో ఓట్ శాతం చూసుకుంటే 71. 66% నమోదైనట్టు అధికారులు వెల్లడించారు.

# రఘునాథపల్లిలో నేషనల్ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

బీబీనగర్ నుండి ద్విచక్ర వాహనంపై రవీందర్ తన భార్య జ్యోతి తో పాటు చిన్న కుమారుడు భవిష్ తో కలిసి వరంగల్ ఎస్సార్ ఆర్ తోట కు బయలుదేరారు, ఈ క్రమంలో రఘునాథపల్లి మండల కేంద్రంలో ని జాతీయ రహదారిపై ఉన్న మొబైల్ టిఫిన్ సెంటర్లో టిఫిన్ చేస్తుండగా హైదరాబాదు నుండి వరంగల్ వైపు వెళ్తున్న ఆర్టీసీ రాజధాని ఎక్స్ ప్రెస్ బస్సు ఢీ కొట్టింది, ఈ ఘటనలో తిలకలపల్లి రవీందర్(34) తిలకలపల్లి జ్యోతి(31) తిలకలపల్లి భవిష్ ( 11) మృతి చెందారు,రవీందర్, జ్యోతి అక్కడికక్కడే మృతిచెందగా తీవ్రంగా గాయపడిన భవిష్‌ను చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు, మండలంలోని సోమయ్య కుంట తండాకు చెందిన టిఫిన్ సెంటర్ నిర్వాహకులు నూనవత్ సంతోష్, శ్రీకాంత్, గణేష్ లకు తీవ్ర గాయాలయ్యాయి ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు, సంఘటన స్థలాన్ని ఆర్టీసీ అధికారులు పరిశీలించారు, రఘునాథపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పోలింగ్ బూత్‌లను సందర్శించిన మండల ఎన్నికల అధికారి

## -మొలంగూర్ లో మొరాయించిన ఈవీఎం.





**శంకరపట్నం/కరీంనగర్/మే 13 (అక్షరం న్యూస్):** శంకరపట్నం మండలం తాడికల్, కేశవపట్నం,కొత్తగట్టు గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను మండల ఎన్నికల అధికారి జోగినపల్లి అనుపమ రావు సందర్శించారు. అనుపమ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.మండల ప్రజలు ఎలాంటి ప్రలోభాగాలకు లొంగకుండా స్వచ్ఛమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు సూచించారు.మొలంగూర్ లో పోలింగ్ బూత్ 115 లో ఈవీఎం మిషన్ దాదాపు 40 నిమిషాలు మోరాయించడంతో పోలింగు బూతుకు తరలివచ్చిన ఓటర్లు బూత్ ఎదుట వరండాలో కూర్చున్నారు.ఈసీ సిబ్బంది అప్రమత్తమై సమయానుసారం మరొక ఈవీఎంని పోలింగ్ బూత్ కు తీసుకురావడంతో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# పోలింగ్ సరళిని పరిశీలించిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డా.కడియం కావ్య



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 13 :** లోక్ సభ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య రఘునాథపల్లి మండల కేంద్రంలోని పోలింగ్ బూత్ లను సందర్శించి, పోలింగ్ సరళిని పరిశీలించారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని సమర్థవంతులైన నాయకులను ఎన్నుకోవాలని కోరారు. ఈ ఎన్నికలు మన భవిష్యత్ ను నిర్ణయించే ఎన్నికలని తెలిపారు. ప్రతీ ఒక్కరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవలని విజ్ఞప్తి చేశారు, ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు, తన గెలుపుకు ఎదురులేదనిఅన్నారు, అదేవిధంగా మండలం లోని కంచనపల్లి గ్రామంలో టి పి సి సి ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనాపూర్ నియోజవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర పోలింగ్ సరళిని పర్యవేక్షించారు కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్..

(మొదటి పేజీ తరువాయి)

అదేవిధంగా పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరంలోనే ఓటింగ్‌కు వచ్చేవారి వాహనాల పార్కింగ్ చేసుకునేలా, పోలింగ్ స్టేషన్లకు వచ్చిపోయే వారికి అంతరాయం కలగకుండా అన్నిచర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల బందోబస్తు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు.

## భద్రాచలం లోని 155 వ బూత్ కేంద్రం వద్ద ఎన్నికల సరళిని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మే 13 /అక్షరం న్యూస్ :** మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా భద్రాచలం నియోజకవర్గం లో జరుగుతున్నటువంటి ఎన్నికల సరళిని పరిశీలనలో భాగంగా 155 వ బూత్ కేంద్రం వద్ద ఎన్నికల సరళని పరిశీలించిన బిటిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్,తాండ్ర నరసింహారావు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల్ల రాము, ధనకొండ ప్రసన్న, భూక్య రంగ, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, ఒంపోలు దేవకి,తుమ్మల రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న నాలుగు తరాల కుటుంబ సభ్యులు..



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మే 13 /అక్షరం న్యూస్ : 19వ లోక్ సభకి జరిగిన ఎన్నికలలో ఎన్నికలలో భద్రాచలం పట్టణానికి చెందిన సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి తో పాటు ఆయన తల్లి శాంతమ్మ కుమారుడు నరసింహారెడ్డి మనుమడు విష్ణువర్ధన్ రెడ్డి కలిసి పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఒకే కుటుంబానికి చెందిన నాలుగు తరాల వారు ఈ విధంగా ఓటు హక్కు వినించుకోవటం ప్రత్యేకతను చాటుకుంది. ఈ సందర్భంగా ఎం.వి నర్సారెడ్డి మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు తన తల్లిగారైన శాంతమ్మ ఎనిమిది పదుల వయసులో అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ కచ్చితంగా ఓటు హక్కు వినియోగించుకుంటానని ముందుకు వచ్చారని తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే



**శంకరపట్నం/కరీంనగర్/మే 13(అక్షరం న్యూస్ ):** శంకరపట్నం మండలం ముత్తారం, కన్నాపూర్, గద్దపాక, మొలంగూర్, కొత్తగట్టు కేశవపట్నం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ..కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ భారీ మెజారిటీతో గెలుస్తారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలను కోరారు.ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య,బండారి తిరుపతి, ఇస్సాముద్దీన్, షారుక్,శ్రీకాంత్,ప్రశాంత్, మండల వివిధ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**- 65.70 శాతం ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు**
**- ఇండియా బ్లాక్ అభ్యర్థికి మద్దతుగా నిలిచిన సిపిఎం నాయకులు**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మే 13 /అక్షరం న్యూస్ : పట్టణ వ్యాప్తంగా 19వ లోకసభ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. మావోయిస్టు ప్రాబల్య ప్రాంతం అయిన నేపథ్యంలో ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. గత అసెంబ్లీ ఎన్నికలలో భద్రాచలం పట్టణ వ్యాప్తంగా 80 శాతానికి పైగా పోలింగ్ నమోదు కాగా పార్లమెంటు ఎన్నికలలో ఓటర్లు లో అప్పటి ఉత్సాహం కనిపించలేదు. ఉదయం నుంచి మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం నాలుగు గంటల వరకు 64.70% వరకు పోలైనది. పట్టణంలో ఆదర్శ పోలింగ్ కేంద్రమైన నన్నపనేని మోహన హై స్కూల్ సెంటర్ వద్ద వృద్ధులకు వికలాంగులకు వీల్ చైర్ లేకపోవడంతో రాజకీయ పార్టీల నాయకులు ఆందోళన చేశారు అనంతరం ఎస్పీ రోహిత్ రాజ్ పరిశీలనకు వచ్చిన సందర్భంలో సిపిఎం నేతలు సమస్యను ఎస్ పి దృష్టికి తీసుకురాగా వెంటనే వీల్ చైర్ లను ఏర్పాటు చేశారు.

**పోలింగ్ పై కనిపించిన ఓటు రేటు ప్రభావం..**

గత అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు పోటా పోటీగా ఓటర్లకు 500 నుండి 1000 వెయ్యి రూపాయల వరకు పంపిణీ చేసిన నేపథ్యంలో ఆ ఎన్నికలలో 80 శాతం వరకు పోలింగ్ కాగా లోక్సభ ఎన్నికలలో పార్టీ ఇలా పెద్దలు ఓటర్లకు కేవలం 250 రూపాయలు మాత్రమే అది కూడా కొంతమందికి పంపిణీ చేయడం ఆ ప్రభావం ఓటింగ్ పై పడిందని స్పష్టమవుతుంది. పోలింగ్ బూతుల వద్ద రాజకీయ పార్టీల హడావుడి కూడా గతంలో లాగా ఎక్కడ ఉత్సాహంగా కనిపించలేదు. పోలీస్ స్టేషన్ వద్ద గతంలో రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మోహరించి ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు ఈ లోకసభ ఎన్నికల్లో మచ్చుకైనా కనబడలేదు.

**ఇండియా బ్లాక్ బలపరిచిన అభ్యర్థికి మద్దతుగా నిలిచిన సిపిఎం నేతలు**

భద్రాచలం పట్టణంలో పలు పోలింగ్ స్టేషన్ ల వద్ద ఇండియా బ్లాక్ బలపరిచిన అభ్యర్థికి సిపిఎం నేతలు మద్దతుగా నిలిచారు. ఎన్నికలలో మతోన్మాద బిజెపిని మన్యంలో అడుగుపెట్టనీకుండా ఉండటంతో పాటు దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి వచ్చేందుకు మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో ఇండియా బ్లాక్ అభ్యర్థి గెలవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ శిబిరాల వద్ద సిపిఎం కార్యకర్తలు నిలిచారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పట్టణ కమిటీ సభ్యులు చొక్కా మాధవరావు తదితరుల నేతృత్వంలో ఆ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో శిబిరాల వద్ద ఓటర్లకు ఓటు యొక్క విలువను తెలియజేస్తూ కనిపించారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల ప్రక్రియ..



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ మే 13/ అక్షరం న్యూస్ :** మహబూబాబాద్ ఎస్టి భద్రాచలం నియోజకవర్గం లోని పార్లమెంటు ఎన్నికల ఓటర్ ప్రక్రియ సెక్టర్ల వారీగా అన్ని పోలింగ్ స్టేషన్లలో ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరిగిందని, 64. 72 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 119- భద్రాచలం (ఎస్ టి) నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి/ఆర్డిఓ దామోదర్ రావు అన్నారు. సోమవారం నాడు భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఓటింగ్ ప్రక్రియ పూర్తికాగానే పోలింగ్ సామాగ్రి తీసుకొని వచ్చిన పోలింగ్ సిబ్బంది నుండి తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఆర్డీవో కార్యాలయం నుండి ఉదయం 5:30 గంటలకు ఏజెంట్లు సమక్షంలో మాక్ పోల్ నిర్వహించి , 7 గంటలకు వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ పర్సంటేజ్ ను జిల్లా పోలింగ్ అధికారికి పంపించడం జరిగిందని అన్నారు. మారుమూల మండలాలైన చర్ల దుమ్ముగూడెం సెక్టార్లకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ల పోలింగ్ ప్రక్రియ ముగియగానే ప్రత్యేక పోలీస్, సిఆర్పిఎఫ్ బలగాల సెక్యూరిటీతో పోలింగ్ సామాగ్రిని ముందుగా తెప్పించుకోవడం జరిగిందని అన్నారు. ప్రతి సెక్టార్ రూటులవారీగా పోలింగ్ స్టేషన్లను బట్టి సిబ్బందిని చేరవేయడానికి రెండు బస్సుల చొప్పున కేటాయించి, 176 పోలింగ్ స్టేషన్లకు గాను 25 మంది సెక్టర్ అధికారులు, 120 మంది మైక్రో అబ్జర్వర్లు ,ప్రతి పోలింగ్ స్టేషన్కు పిఓలు, ఏపీవోలు, ఓపిఓలు మరియు రిజర్వ్గా పోలింగ్ సిబ్బందితో కలిపి 844 మందిని పంపడం జరిగిందని అన్నారు. అదేవిధంగా సెక్టార్ల వారీగా తిరిగి పోలింగ్ సిబ్బందిని తీసుకొని రావడం జరిగిందని అన్నారు. ఎన్నికల విధులకు వెళ్లే పోలింగ్ స్టేషన్లకు ఎండాకాలం ను దృష్టిలో పెట్టుకొని గ్లూకోస్ డిపాకెట్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ప్రతి పోలింగ్ స్టేషన్ కు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అలాగే పోలింగ్ స్టేషన్లలో కరెంటు, మంచినీటి సౌకర్యంతో పాటు సమయానికి టి, టిఫిన్ భోజనాలు పోలింగ్ స్టేషనులకు సరఫరా చేయడం జరిగిందని, పోలింగ్ స్టేషన్ల వారీగా నియమించబడ్డ సెక్టర్ అధికారులు వారి రూటులవారీగా పోలింగ్ సిబ్బందిని తీసుకొని రావడం జరిగిందని,సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ అయిపోయే సమయంలో ఓటర్లు కొన్ని పోలింగ్ స్టేషన్లలో ఓటు వేయడానికి లైన్ లో ఉండడంతో వారికి ప్రత్యేకంగా తయారు చేసిన స్లిప్పులను అందించి ఓటింగ్ ప్రక్రియ అయిపోగానే సామాన్లన్నీ జాగ్రత్తగా తీసుకొని భద్రత నడుమ సిబ్బందిని తీసుకొని రావడం జరిగిందని, భద్రాచలం నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్లలో సిగ్నలింగ్ వ్యవస్థ సరిగా లేని చోట, ప్రతి రెండు గంటలకు ఒకసారి అన్ని పోలింగ్ స్టేషన్లల నుండి సంబంధిత సెక్టరల్ అధికారులు పురుషులు, స్త్రీలు వేరువేరుగా పోలింగ్ సరళి నీ ఏ ఆర్ ఓ కే తెలియజేయడం జరిగిందని అన్నారు. సిగ్నలింగ్ వ్యవస్థ సరిగా లేని పోలింగ్ స్టేషన్ల నుండి ప్రత్యేకంగా సరఫరా చేసిన యాపుల ద్వారా పోలింగ్ సరళి తెలియ చేశారని ఆయన అన్నారు. సెక్టరల్ అధికారుల నుండి మొదలుకొని పి ఓ లు, ఏపీవోలు , ఓపిఓలు మరియు పోలింగ్ స్టేషన్లో వివిధ పనులకు నియమించిన సిబ్బంది అందరూ కలిసికట్టుగా ఉండి పోలింగ్ ప్రక్రియ ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ జరిగే విధంగా కృషి చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ ,నయాబ్ తాసిల్దార్ ఎలక్షన్ మహీధర్, రెవెన్యూ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులతో ఓటు హక్కు వినియోగించుకున్న మెరుగు అంజగౌడ్



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -13(అక్షరం న్యూస్ ):** నాలుగో విడత పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో పలువురు రాజకీయ నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు క్యూ లైన్లలో నిలుచున్నారు. ముస్తాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు మేరుగు అంజగౌడ్ వారి కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కు ను వినియోగించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తీర్పు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు ఓటరు జాబితాను ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటి అత్యధిక స్థానాలను సాధిస్తుందన్నారు. పార్టీ ఏకాత్మ జాతీయ వాద సిద్ధాంతాలతో ఏర్పడి, సమకాలీన గ్లోబల్ ట్రెండ్ కు అనుగుణంగా దేశ ప్రగతి, సంక్షేమం కోసం పని చేస్తున్నట్లు వివరించారు. మరోమారు ప్రధానమంత్రి మోడీ అధికారం చేపడతారన్నారు. మోడీ ఆధ్వర్యంలో భారతదేశం విశ్వ గురువుగా మారిందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అయ్యిందని, ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితుల్లో లేరని, మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల అమలులో వెనుకబడిపోయిందని ఆరోపించారు. జరిగిన ఎన్నికల్లో బీజేపీ భారీ మెజార్టీతో ప్రధాని నరేంద్ర మోదవీ మూడవ సారి ప్రధానమంత్రి కాబోతున్నారన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న వైరా ఎమ్మెల్యే






**ఖమ్మం/ వైరా మే 13 (అక్షరంన్యూస్):** వైరా నియోజకవర్గ కేంద్రం బాలుర ఉన్నత పాఠశాలలో 201 మోడల్ పోలింగ్ కేంద్రం లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఓటు హక్కును విని యోగించుకున్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ దంపతులు మరో పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామదాసు నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు . ఖమ్మం ఎంపీగా రామ సహాయం రఘురామిరెడ్డి గెలుపు ఖాయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీ పథకాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులయ్యారని తెలిపారు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, కట్ల సంతోష్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి పొంగులేటి సోదరులు






**ఖమ్మం/తల్లాడ మే 13 (అక్షరంన్యూస్):** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఖమ్మం జిల్లా కల్లూరు మండల పరిధిలోని నారాయణపురం లో ఓటు హక్కు వినియోగించుకున్న తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి సోదరులు.. అదేవిధంగా నారాయణపురం గ్రామాలో ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు..

## తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్న విద్యార్థిని



చొప్పదండి /కరీంనగర్,మే 13 (అక్షరం న్యూస్ ): కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణానికి చెందిన భూసారపు నవ్య శ్రీ ,బీటెక్ విద్యార్థిని పార్లమెంట్ ఎలక్షన్లలో భాగంగా తొలిసారి ఓటు హక్కు వినియోగించు కున్నది. ఈ సందర్భంగా నవ్యశ్రీ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా తొలిసారి ఓటు వేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపింది.

## భూపాలపట్నంలో ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకున్న యువకులు



**చొప్పదండి /కరీంనగర్,మే 13 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని భూపాల పట్నం గ్రామంలో లోక్ సభ ఎన్నికల్లో యువతి ,యువకులు , మహిళలు, వృద్దులు, రైతులు అత్యధిక సంఖ్యలో ఓటింగ్ లో పాల్గొన్నారు. గ్రామం లో ఓటింగు శాతం 82.40% గా నమోదు అయింది. ఈ సందర్భంగా గ్రామం లోని యువకులు, ప్రజలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.

## దుబాయ్‌కి చెందిన ఇంజనీర్ లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేయడానికి..




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -13(అక్షరం న్యూస్ ):** ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామానికి చెందిన ఆశోక్ రెడ్డి దుబాయ్ నుంచి పార్లమెంట్ ఎన్నికల్లో తన ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చి స్వగ్రామంలో ఓటు వేశాడు.గత రెండు దశాబ్దాలుగా దుబాయ్ లో ఉద్యోగ విధులు నిర్వహిస్తూ. రాష్ట్రము లో ఎప్పుడు ఏ ఎన్నికలు జరిగినా తన ఓటు హక్కునువినియోగించుకొని ఆదర్శంగా నిలుస్తున్నారు

భారతదేశంలో లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేయడానికి విదేశాల నుంచి వచ్చిన ఆయన చర్యను స్థానిక ప్రజలు మెచ్చుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని బలోపేతం చేసేందుకు ఓటు వేయడం ప్రతి భారతీయుడి కర్తవ్యమని అన్నారు.ఓటరులలో ఒకరు, "దేశం యొక్క నిజమైన పాలకుని నిర్ణయించడానికి ఓటు వేయడానికి అతని ఉత్సాహం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుంది" అని అన్నారు.

## రఘునాథపల్లి మండలంలో పోలింగ్ ప్రశాంత్

**- 76.45 శాతం నమోదు**

**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షర%శీ% న్యూస్) మే 13 :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. పోలింగ్లో భాగంగా మండలంలో మొత్తం 44,141 మంది ఓటర్లు ఉండగా, 33 వేల750 మంది తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.మండలంలో మొత్తం పోలింగ్ 76.45 శాతంగా నమోదు అయినట్టు ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ పురం యుగేందర్ తెలిపారు.మొత్తం మీద పార్లమెంటు ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఏర్పాటు చేసిన కట్టుదిట్టమైన భద్రత నడుమ మండలంలో ప్రశాంతంగా ముగిశాయి.